జడ్చర్ల నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

2

నమస్తే తెలంగాణ

గురువారం 9 నవంబర్ 2023

# భారీ మెజార్టీని అందిద్దాం

- బీఆర్ఎస్‌కు ఓటు వేసి పార్టీని గెలిపిస్తాం
- పోలేపల్లి గ్రామానికి చెందిన ఆరెకటిక, మాల కుల సంఘాల సభ్యుల మద్దతు
- ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు



జడ్చర్లటౌన్ : ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నవాబ్‌పేట మండలం కాంగ్రెస్, బీజేపీ నాయకులు

జడ్చర్లటౌన్, నవంబర్ 8 : తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే మా బతుకులు బాగుపడ్డాయి.. అన్ని విధాల అండగా నిలిచే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సారే మళ్లీ గెలవాలి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు అంటూ జడ్చర్ల పోలేపల్లి గ్రామానికి చెందిన ఆరెకటిక, మాలకుల సంఘాల సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. బుధవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసిన పోలేపల్లి గ్రామ ఆరెకటిక, మాల కుల సంఘం సభ్యులు తామంతా మీ వెంటే ఉంటామంటూ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రతి కుటుంబానికి రూ.లక్ష అందిస్తున్నదని, దళితబంధు పథకంతో మా బతుకులు మారుతున్నాయంటూ ఆయా కుల సంఘాల సభ్యులు తెలిపారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ఎప్పటిలాగే కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

### ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

జడ్చర్ల మండలంలోని బూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే పట్టణానికి చెందిన మరికొందరు కాంగ్రెస్, బీజేపీ నాయకులు గులాబీ కండువాలు కప్పుకొన్నారు. నవాబ్‌పేట మండల కేంద్రానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కొల్లూరు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నవాబ్‌పేట మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు మెండె చెన్నయ్య, కాట వీరేశ్, చిన్నారెడ్డి, నర్ల వెంకటయ్య, శరత్‌కుమార్, బచ్చు వీరేశ్, నసీర్, గొల్ల శ్రీనివాసులు, శ్రీశైలం, రాంచంద్రయ్య, శివుడు, యాదయ్య, మంత శ్రీశైలంతో పాటు మరో పది మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే కొల్లూరు గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మెండె లక్ష్మయ్య, వైస్‌చైర్మన్ చందర్‌నాయక్, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, నాయకులు నాగిరెడ్డి, నర్సింహులు, డీసీఎంఎస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 8 : మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు మెంబర్ సాయిబాబా కాంగ్రె స్ పార్టీ నుంచి వైస్ ఎంపీపీ వెంకటాచారి సమక్షం లో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, నాయకులు రవికుమార్, శ్రీనివాసులు, సుధాకర్, శివ, ఆచారి ఉన్నారు.



బాలానగర్ : బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న వైస్‌ఎంపీపీ వెంకటాచారి

## జడ్చర్లలో 4 నామినేషన్లు దాఖలు

జడ్చర్ల, నవంబర్ 8 : జడ్చర్ల నియోజకవర్గానికి బుధవారం 4 నామినేషన్లు దాఖలైనట్లు జడ్చర్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నుంచి అనిరుధ్‌రెడ్డి రెండు నామినేషన్లు వేశారు. అనిరుధ్‌రెడ్డి ఇప్పటి వరకు మూడు నామినేషన్ సెట్లు వేశారు. అదేవిధంగా బహుజన ముక్తి పార్టీ నుంచి ఇమ్మడి ఆనంద్ రెండో నామినేషన్ వేశారు. అదేవిధంగా ఆర్‌సీపీఐ నుంచి వెల్‌జాల్ బసవయ్య రెండో సెట్ నామినేషన్ వేశారు. వీరి నామినేషన్లను అదనపు కలెక్టర్ మోహన్‌రావు స్వీకరించారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం వరకు మొత్తం 11 నామినేషన్లు దాఖలయ్యాయి. కార్యక్రమంలో జడ్చర్ల ఏఈఆర్‌వో శ్రీనివాస్ ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఈవో

రాజాపూర్, నవంబర్ 8 : ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ఏఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో జిల్లా మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ సంఘం అధికారి శేఖర్, రైతులు ఉన్నారు.

## బస్సుల్లో తనిఖీలు

మిడ్జిల్, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీలు చేపట్టినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి స్టేజీ వద్ద ఎన్నికల అధికారులు వాహనాలు, ఆర్టీసీ బస్సులు తనిఖీ నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందనా ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. నింబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

## పేద కుటుంబానికి సాయం

బాలానగర్, నవంబర్ 8 : మండల కేంద్రానికి చెందిన బాలయ్య కొన్ని సంవత్సరాల కిందట మృతి చెందాడు. దీంతో ఇబ్బందుల్లో పడిన ఆయన భార్య రమాదేవి, కుమారుడు మల్లేశ్‌తో కలిసి ఎలాంటి కప్పులేని కవర్లతో కప్పిన ఇటుకల ఇంట్లో ఉండేది. విషయంపై పలుమార్లు నాయకులను మొరపెట్టుకున్నా ఎవరూ సాయం చేయడానికి ముందుకురాలేదు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్మికల విభాగం మండలాధ్యక్షుడు గుడిసెల యాదయ్య సాయం చేయడానికి ముందుకొచ్చి బుధవారం గోడలపై సిమెంట్ రేకులు వేయించారు. దీంతో పలువురు గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు.



గుడిసెల యాదయ్యను శాలువాతో సన్మానిస్తున్న గ్రామస్తులు

## బీఆర్ఎస్‌లోకి వలసలు

ఊర్కొండ, నవంబర్ 8 : గ్రామాల్లో జరిగిన అభివృద్ధికి అకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 120 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని రాచాలపల్లి, రెడ్యాతండాల నుంచి మాజీ మండలాధ్యక్షుడు గిరి నాయర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బుధవారం జడ్చర్లలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువ కప్పి వారిని పార్టీలోకి అహ్వానించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని, నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీతో తనను గెలిపించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. అనంతరం గిరినాయర్ ఆధ్వర్యంలో ఊర్కొండ ప్రధాన కుడలిలో పార్టీలో చేరిన కార్యకర్తలతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించి పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

## నేడు జడ్చర్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి నామినేషన్

జడ్చర్ల, నవంబర్ 8 : జడ్చర్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం తన నామినేషన్‌ను వేయనున్నారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా జడ్చర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ముందుగా జడ్చర్ల మండలంలోని గంగాపూర్ గ్రామం వద్ద లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అదే విధంగా పార్టీ బీఫారంను స్వామివారి పాదల వద్ద ఉంచి పూజలు చేయనున్నారు. అనంతరం జడ్చర్ల ఫ్లైవర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అక్కడి నుంచి జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అక్కడ జడ్చర్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించనున్నారు.

## బతుకులు బాగుండాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి



రాజాపూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు

రాజాపూర్, నవంబర్ 8 : రైతు రాజ్యం కోసం అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీని గెలిపించాలని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని అగ్రహారం పోట్లపల్లి, కల్లెపల్లి, పలుగుతండాలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాఘవేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, చంద్రయ్య, సత్యం, నర్సింహులు, వెంకట్‌నాయక్, శ్రీనివాస్, శేఖర్, సత్తయ్య, రమేశ్‌నాయక్, మహేశ్‌గౌడ్, ముస్తాఫా, విజయ్ పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 8 : జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతుగా మంగళవారం రాత్రి మండలంలోని సురారంలో జెడ్పీటీసీ కల్యాణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీ కోసం కృషి చేయాలి

- జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి

నవాబ్‌పేట, నవంబర్ 8 : జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీ వచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని లింగంపల్లి, కిషన్‌గూడ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి చూపిన చొరవను ప్రజలకు వివరించాలని కోరారు. గడిచిన 60 ఏండ్ల కాంగ్రెస్ పాలన ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన విషయాలను వివరించాలన్నారు. ఎవరి గ్రామాల్లో వారు మెజార్టీ సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీనయ్య, నాయకులు పద్మనాభరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, చెన్నయ్య, తిరుపతయ్య, నరేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.